## స్త్రీ తన భర్తపట్ల వాంఛ కలిగివుండవలెనా?

**లేదు. ఆదికాండము 3:16లోని సందర్భము అది కాదు. దేవుడు స్త్రీతో అంటున్నాడు:**

> **Key Term**
> תשוקה
> ***t'suqah***

"నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును,
అతడు నిన్ను ఏలును"

**ఈ వాంఛ మంచిదేనా? ఇక్కడ వాంఛకు అర్ధము ఏమిటి?**
వాంఛ అనేది హీబ్రూ పదమైన "త్సుక్వ"లో నుండి వచ్చింది. ఈ పదము పాతనిబంధనలో మూడు సార్లు వుపయోగించబడింది. ఆదికాండము 3:16, 4:7 మరియు పరమగీతం 7:10.

## త్సుక్వ = వాంఛ లేక మరలుట

### త్సుక్వ = వాంఛ

నేడు ప్రతి బైబిలు అనువాదములోను వ్యాఖ్యానములోను త్సుక్వ అనేది వాంఛగా తర్జుమా చేయబడి ంది. ఈ వాంఛ అనేది స్త్రీలు వారి భర్తలపై కలిగివుండే ఇంద్రియాలకు సంబంధించినదిగాను లేక వారిని స్వాధీనపరచుకొనుటకైనదిగాను వున్నట్లు నమ్ముతున్నారు.

ఈ త్సుక్వ అనే పదాన్ని 1528 సంవ॥ వరకు ఏ ఒక్కరు కూడా 'కోరిక' 'మోహం' లేక 'నియంత్రణ' వంటి పదముగా తర్జుమా చేయలేదు. అయితే 1528 సంవత్సరములో ఇటలీకి సంబంధించిన ప్యాగ్నినో అనే డొమెనికన్ సన్యాసి త్సుక్వ అనే ఈ హీబ్రూపదానికి 'వాంఛ' లేక 'మోహము' అని అనువాదం చేసాడు. ఇతడు లైంగికసంబంధమైన కామవాంఛను గూర్చి తెలియచేసే యూదుల సాంప్రదాయబోధకు ఎక్కువ ఆకర్షితుడయ్యాడు. దీనిని గూర్చి మరి ఎక్కువగా తెలుసుకొనుటకు, యూదుల టాల్మడ్ నందు హవ్వ విషయమై వ్రాయబడిన 10 శాపములను గూర్చి చదవండి.

> **Key Term**
> ***apostrophe***
> ***apo*** **- from** ***strophe*** **- turn**